www.prepp.in

Prepp
Your Personal Exams Guide

**Lang. Code : 18**

इस पुस्तिका में **20** पृष्ठ हैं ।
This booklet contains **20** pages.

# ATA-19-I

**प्रश्न-पत्र I / PAPER I**
**तेलुगु भाषा परिशिष्ट**
**Telugu Language Supplement**
**भाग IV & V / PART IV & V**

**परीक्षा पुस्तिका संकेत**
**Test Booklet Code**

**A**

**परीक्षा पुस्तिका संख्या**
**Test Booklet No.**

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए ।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20)पर दिए निर्देशों को ध्यान से पढ़ें ।**
**Read carefully the Instructions on the Back Cover (Page 19 & 20) of this Test Booklet.**

**तेलुगु में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें । / For instructions in Telugu see Page 2 of this Booklet.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो या तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगु** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं** ।
2. परीक्षार्थी भाग I, II, III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से ।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं । भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं ।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉल पॉइंट पेन** का प्रयोग करें ।
5. इस भाषा पुस्तिका का **संकेत** है **A**. यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है । अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, जो प्रत्येक 1 अंक का है :
   भाग-IV : भाषा I - (तेलुगु) (प्र. 91 से प्र. 120)
   भाग-V : भाषा II - (तेलुगु) (प्र. 121 से प्र. 150)
7. भाग-IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग-V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं । इस परीक्षा पुस्तिका में केवल तेलुगु भाषा से संबंधित प्रश्न दिए गए हैं । **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगु के अलावा है तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लीजिए । जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए ।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो ।**
9. रफ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें ।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें । अपने उत्तर ध्यानपूर्वक अंकित करें । उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है ।

## *INSTRUCTIONS FOR CANDIDATES*

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Parts I, II, III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Point Pen only** for writing particulars on this page / marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **A**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V, consisting of **60** Objective Type Questions, each carrying 1 mark :
   Part-IV : Language I - (Telugu) (Q. 91 to Q. 120)
   Part-V : Language II - (Telugu) (Q. 121 to Q. 150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language/s you have opted for as Language-I and/or Language-II is a Language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The language being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part -V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ____________________
Name of the Candidate (in Capitals) :
अनुक्रमांक : (अंकों में) ____________________
Roll Number : in figures
: (शब्दों में) ____________________
: in words
परीक्षा केन्द्र (बड़े अक्षरों में) : ____________________
Centre of Examination (in Capitals) :
परीक्षार्थी के हस्ताक्षर : ____________________ निरीक्षक के हस्ताक्षर : ____________________
Candidate's Signature : Invigilator's Signature :
Facsimile signature stamp of
Centre Superintendent ____________________

A

www.prepp.in

Prepp Your Personal Exams Guide



**Lang. Code : 18**

# ATA-19-I

పరీక్ష పుస్తక సంకేతం

**A**

ఈ చిన్న పుస్తకములో 20 పుటలు కలవు.

ప్రశ్న పత్రం I

తెలుగు భాష సప్లిమెంట్

భాగము IV మరియు V

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరవమని చెప్పే వరకు తెరవవద్దు.**

**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (పేజీ 19 మరియు 20) లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**

**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండిటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము I మరియు భాగము II లేక III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేత **A.** జవాబు పత్రాలలో సైడ్-**2** పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (ఆబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :

   భాగం IV : భాష I — (తెలుగు) (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

   భాగం V : భాష II — (తెలుగు) (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. **మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.**
8. **పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలును (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాష IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.**
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు **OMR** జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో) ____________________

: (అక్షరాలలో) ____________________

పరీక్షా కేంద్రంపేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) ____________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ____________

Facsimile signature stamp of

Centre Superintendent ____________________

www.prepp.in
Prepp Your Personal Exams Guide



అభ్యర్థులు తెలుగును భాష-I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - IV లోని (ప్రశ్న సంఖ్య 91-120 లకు) సమాధానాలు రాయాలి.

Candidates should attempt the questions from **Part-IV [Q.No. 91 – 120]**, if they have opted **TELUGU** as **LANGUAGE – I** only.

www.prepp.in
Your Personal Exams Guide



## భాగము – IV

## భాష –I

## తెలుగు

**IMPORTANT : అభ్యర్థులు తెలుగును భాష –I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - IV లోని ప్రశ్న సంఖ్య 91-120 లకు సమాధానాలు రాయాలి.**

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగామును చదివి, **91** నుండి **99** వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి.

భూగోళము సూర్యుని నుండి విడివడి క్రమముగ చల్లబడి తత్ఫలితముగ క్రమదశలో జలావరితమగు ఒక ప్రాచీన భూఖండము తొలుత ఏర్పడెననియు, నేటి భారతదేశమునందలి దక్కన్ పీఠభూమి, ఆ ప్రాచీన భూమికి చెందినదనియు, తరువాత కొన్ని వేల సంవత్సరముల పిదపనే కొన్ని భూగర్భపు విపరిణామముల వలన కలిగిన సంక్షోభముల ఫలితముగ హిమాలయ పర్వతశ్రేణి జలరాశి నుండి పైకుబికి వచ్చెననియు, అనంతరమున హిమాలయ, వింధ్య పర్వతముల మధ్యన, గంగా-సింధు మైదానము రూపుగొనెననియు, ఇట్టి పరిణామముల ఫలితముగ నేటి భారతదేశము ఏర్పడెననియు భూగర్భ శాస్త్రజ్ఞులు తమ నిశిత పరిశోధనల వలన నిర్ణయించిరి. దీనిని అనుసరించి చూడగ, తెలుగుదేశము, తక్కిన భారతదేశ ప్రాంతములలో పెక్కింటికన్న, అత్యంత ప్రాచీనతరమని స్పష్టమగుచున్నది.

భూగోళము రూపుగొని దాదపు 400 కోట్ల సంవత్సరముల కాలము గడిచినదని శాస్త్రజ్ఞుల అభిప్రాయము. తొలుత ఈ గోళము అంతయు జడపదార్థముగానే ఉండెననియు, కాలక్రమమున కొన్ని రాసాయనదికాది ప్రక్రియలవలన జడపదార్థముల నుండి, కొన్ని కర్బన-నత్రజని యౌగికములును, వాని నుండి కొన్ని అల్పజీవకములు (ఆర్గానిజమ్స్)ను, వాని నుండి పరిణామగతిలో క్రమముగ వివిధ జంతుసంతతియు, కడకు మానవుడును రూపగొనిరని నేటి పండితుల అభిప్రాయము.

పైన పేర్కొనబడిన వివిధ పరిణామములు సంఘటిల్లిన విస్తృత-కాలమును, కథన సౌకర్యార్థము పండితులు వివిధ యుగములుగ విభజించిరి. అందు తొలుతటిది అజీవక (అజోయిక్) యుగము. ఇది దాదపు 400 కోట్ల సంవత్సరముల క్రిందట ఆరంభమైనది. ఈ యుగముననే తెలుగుదేశపు పీఠభూమి ప్రాంతము రూపొందినది. ఆ యుగమున జీవోత్పత్తికి అవకాశమే ఉండినదికాదు. ఆ తరువాతిది పురాణజీవక (ప్రొటెరోజోయిక్) యుగము. ఈ యుగము దాదపు 140 కోట్ల

సంవత్సరముల క్రిందట మొదలైనది. ఈ యుగమున ఇదివరలో చెప్పబడిన రీతిగ అల్పజీవకములు రూపుగొనుటకు అవకాశము ఏర్పడినది. కాని, వీనికి నిర్దిష్టావయవ సహిత రూపము ఏదీయు లేకుండుట వలనను, వానియందు చిరకాలము మనగల ఎముకవంటి కఠిన పదార్థము లేకపోవుటవలనను వాని అవశేషములు ఏవియు మనకు లభించుట లేదు. ఆ యుగము ముగిసిన తరువాత దాదపు 55 కోట్ల సంవత్సరముల క్రిందట ప్రాచీన జీవక యుగము లేదా ప్రాథమిక యుగము (పాలియోజోయిక్ లేదా ప్రయిమరీ యుగము) మొదలైనది. ఈ యుగపు అంతమున సముద్ర వృశ్చికముల కోవకు చెందిన కొన్ని జంతువులును, అంతటా క్రమగతిలో కొన్ని రీతుల మత్స్య జాతులును, ఉభయ చరములు (నీటియందును, నేలమీదను తిరుగ-గలవియు)ను రూపగొనినవి. అంతట మధ్యమజీవక యుగము లేదా ద్వితీయక యుగము (మెసోజోయిక్ లేదా సెకండరీ యుగము) రమారమి 20 కోట్ల ఏండ్ల క్రిందట మొదలైనది. ఈ యుగము నాటికి దక్కను పీఠభూమి స్థిరతను ఆర్జించినది. అంతకు పూర్వమున అగ్ని పర్వతముల నుండి స్రవించిన అగ్ని మృత్తికాదుల (లావా) వలన ఎడనెడ దాని ఉపరితలము కొన్ని మార్పులను చెందినది. కాని ఈ మధ్యమ జీవక యుగము మొదలుగ అట్టి విపరిణామములు ఏవియు సంఘటిల్లక ఉపరితలము చాలవరకు స్థిర రూపమును పొందినదనవచ్చును.

**91.** ఈ క్రింది వాటిలో వేటిలో ఎముకలు ఉండవు ?

(1) అవశేషాలలో

(2) సముద్ర జీవుల్లో

(3) అల్ప జీవకములు

(4) మత్స్య జాతులు

**92.** 'ఆర్గానిజమ్స్' కు తెలుగు పేరు

(1) సముద్ర వృశ్చికములు

(2) అజీవకాలు

(3) అల్పజీవకములు

(4) ఉభయచరములు

**93.** హిమాలయాలు ఏర్పడటానికి కారకం ?

(1) భూకంపాలు

(2) వరదలు

(3) భూగర్భ విపరిణామాల సంక్షోభం

(4) తుఫానులు

**94.** యుగ విభజన క్రమంలో రెండవది ?

(1) అజీవక యుగం

(2) ప్రాచీన జీవక యుగం

(3) పురాణ జీవక యుగం

(4) ప్రాథమిక యూగం

**95.** ప్రాచీన జీవక యుగం ఎప్పుడు మొదలైంది ?

(1) 140 కోట్ల సంవత్సరాల క్రితం

(2) 200 కోట్ల సంవత్సరాల క్రితం

(3) 400 కోట్ల సంవత్సరాల క్రితం

(4) 55 కోట్ల సంవత్సరాల క్రితం

**96.** ఏ యుగం నాటికి దక్కన్ పీఠభూమి స్థిరతను పొందినది ?

(1) మధ్యమ జీవక యుగం
(2) ప్రాథమిక యుగం
(3) పురాణ జీవక యుగం
(4) అజీవక యుగం

**97.** తెలుగుదేశపు పీఠభూమి ఏ యుగంలో రూపొందింది ?

(1) ప్రాథమిక యుగం
(2) అజీవక యుగం
(3) పురాణ జీవక యుగం
(4) ప్రాచీన జీవక యుగం

**98.** పురాణ జీవక యుగం ఎప్పుడు మొదలైంది ?

(1) 400 కోట్ల సంవత్సరాలు
(2) 20 కోట్ల సంవత్సరాలు
(3) 55 కోట్ల సంవత్సరాలు
(4) 140 కోట్ల సంవత్సరాలు

**99.** భూగోళం రూపొంది ఇప్పటికి ఎన్ని సంవత్సరాలైంది ?

(1) 200 కోట్ల సంవత్సరాలు
(2) 400 కోట్ల సంవత్సరాలు
(3) 20 కోట్ల సంవత్సరాలు
(4) 40 కోట్ల సంవత్సరాలు

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన పద్యభాగము చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు **100** నుండి **105** వరకు సరియైన సమాధానాలు రాయండి.

ఒక మాత్రన్ వితతప్రసార
నిబిడాత్యుగ్రాస్త్ర సంతానముల్
సకలానీకములందుఁ బర్వ నరు
భాస్వన్మూర్తి శోభిల్లె దీ
ప్తికలాపంబులు లోక మంతటను
విస్తీర్ణంబులై యొగప
ద్యకృత వ్యాప్తి వెలుంగ నొప్పెసఁగు
మార్తాండున్ విడంబించుచున్.

**100.** 'అత్యుగ్ర' పదములోని సంధి
(1) సవర్ణదీర్ఘ సంధి
(2) ఉత్వ సంధి
(3) యణాదేశ సంధి
(4) వృద్ధి సంధి

**101.** ఈ పద్యంలోని ఛందస్సు దేనికి చెందింది ?
(1) మత్తేభము (2) ఉత్పలమాల
(3) చంపకమాల (4) శార్దూలము

**102.** 'మార్తాండున్' కు అర్థం
(1) రాజు
(2) చంద్రుడు
(3) సూర్యుడు
(4) నక్షత్ర సమూహము

**103.** 'దోభిల్లె' పదములోని గురు లఘు క్రమమును ఇలా గుర్తించవచ్చు.
(1) UUI (2) IUU
(3) UUU (4) UIU

**104.** ఈ పద్యంలో వర్ణితమైన, తేజో మూర్తిగా భాసించింది ఎవరు ?
(1) సూర్యుడు (2) సైనికులు
(3) అస్త్రాలు (4) అర్జునుడు

**105.** ఈ పద్యంలోని అలంకారము
(1) ఉపమ (2) ఉత్ప్రేక్ష
(3) రూపక (4) నిదర్శనము

Prepp Your Personal Exams Guide



**106.** మాతృభాషా ఆధార బహుభాషా వాదం ఏది ?
(1) కేవలం మాతృభాషను అభ్యసించటం.
(2) మాతృభాష ద్వారా అభ్యసించటం.
(3) మొదట మాతృభాషను అభ్యసించి, ఆ పిదప క్రమంగా మరిన్ని భాషలను నేర్చుకోవటం.
(4) మాతృభాషలాగా అనేక భాషలను, విదేశీ భాషలను నేర్చుకోవటం.

**107.** పాఠశాల విద్యా విధానంలో భాష అనేది ?
(1) బహు భాషా విద్య
(2) విద్యలో భాష
(3) మాతృభాషా ఆధార బహు భాషా వాదం
(4) త్రి భాషా సూత్రం

**108.** సంపూర్ణ భాషా పద్ధతి అంటే ?
(1) భాషను నేర్చుకునేవారు అక్షరాలతో మొదలుపెట్టి ధ్వనులు, ధ్వనుల నుండి పదాలు మరియు ఆతరువాత వాక్యాలు అభ్యసిస్తారనే భావన.
(2) భాష నేర్చుకునేవారు భాషా శకలాలతో మొదలుపెట్టి ఆతరువాత ధ్వనులు, అక్షరాలులాంటి చిన్న చిన్న విభాగాలను అవగతం చేసుకుంటారనే భావన.
(3) భాష నేర్చుకునేవారు అత్యంత చిన్నదైన అక్షరాలను వర్ణమాల ద్వారా నేర్చుకుంటారనే భావన.
(4) అన్ని భాషలను ఒకే పద్ధతిలో నేర్చుకుంటారనే భావన.

**109.** భాషా బోధనకు సంబంధించిన ఏ పద్ధతి కంఠస్థం చేయడాన్ని భాష నేర్చుకోవటంలో ఒక అంశంగా గుర్తిస్తుంది ?
(1) నిర్మాణ వాద పద్ధతి (Structural approach).
(2) వ్యాకరణ అనువాద పద్ధతి (Grammar translation method).
(3) భావ ప్రసార పద్ధతి (Communicative approach).
(4) సమగ్ర భౌతిక ప్రతిస్పందన (Total Physical Reponse).

**110.** కావ్య ఒక భాషా ఉపాధ్యాయురాలు. ఆమె తన అభ్యాసకులను అనేక విషయాలకు సంబంధించిన పదాలను గుర్తించి విషయాను-సారంగా సమకూర్చుమని కోరింది. అవి సాంగత్య పదాలై ఉండాలి. (befriend words – పదం ముందు పదం తర్వాత కలపటానికి అనువైనవి.) ఈ వ్యూహం/పద్ధతిని ఏమంటారు ?
(1) పద సమ్మేళనం (Collocation)
(2) పద గూడు (Word web)
(3) పద క్రీడ (Word play)
(4) పద రూపకల్పన (Word formation)

**111.** ఒక ఉపధ్యాయురాలు తన విద్యార్థుల భాషా సామర్థ్యాలను పరీక్షించేందుకు ఒక ప్రశ్నను రూపొందించింది. ప్రతీ పేరాగ్రాఫ్ లోను ప్రతి ఐదవ పదాన్ని తొలగించింది. ఆ ఖాళీని పూరించమని అడిగింది. ఈ పరీక్షా విధానాన్ని ఏమంటారు ?

(1) పఠన సంక్షేపం (Reading Comprehension).

(2) శబ్దకోశ సామర్థ్య పరీక్ష (Vocabulary Testing).

(3) ఖాళీలను పూరించటం (Fill in the blanks).

(4) ఖాళీలో కచ్చిత పదం వాడటం (Cloze Test).

**112.** మాట్లడేటప్పుడు సరైన పదాలను, సరైన క్రమంలో సరైన ఉచ్చారణలో వాడటం అనేది

(1) శరీర భాష (Body Language).

(2) మాట్లాడటానికి సంబంధించిన విధాన నియమాలు (Mechanics of Speaking).

(3) భాషా ప్రకార్యం (Language Function).

(4) వాడుకలో ఉన్న భాష (Language in use).

**113.** కథ చెప్పటాన్ని ఒక విద్యా విషయక పరికరంగా ఇందుకు ఉపయోగిస్తారు.

(1) శ్రవణ కార్యక్రమంలో పిల్లలను పాల్గొనేట్లు చేయడానికి.

(2) విద్యార్థుల మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించడానికి.

(3) భాష మరియు అక్షరాస్యతా నైపుణ్యాన్ని వృద్ధి చేయడానికి.

(4) తరగతి గదిలో క్రమశిక్షణ పాటించడానికి.

**114.** సందర్భంలో వ్యాకరణం అంటే ?

(1) వ్యాకరణాన్ని డ్రిల్స్ మరియు అభ్యాసాల ద్వారా నేర్చుకోవటం.

(2) తొలుత రూపాన్ని నేర్చుకుని ఆతరువాత ఉపయోగించటంవైపు మరలటం.

(3) సందర్భంలో రూపాన్ని గమనించి అధ్యయనం చేసే సహజ భాషకు సంబంధించిన ఉదాహరణల నుంచి నేర్చుకోవటం.

(4) అభ్యాసకుడు దశలవారీగా అభివృద్ధి చెందే రూపాన్ని నిర్దేశిత పద్ధతిలో నేర్చుకోవటం.

**115.** ఈ క్రింది వాటిలో ఏది చదవటానికి సంబంధించిన అధ్యయన నైపుణ్యం కాదు ?

(1) లెక్చర్స్ నుండి నోట్స్ రాసుకోవటం.

(2) చదువుతూ నోట్స్ తయారు చేసుకోవటం.

(3) సంక్షిప్తం చేసి రాసుకోవటం.

(4) ఒక సంఘటనకు సంబంధించిన ఎజండాను రాయటం.

**116.** పాఠ్యపుస్తక రచయితలు ఎల్లప్పుడూ పాఠ్యాంశాలు, కవితలూ, కథనాలు మొదలైన వాటిని రచయితల నుండీ మరియు పత్రికలు, వార్తాపత్రికలు మొదలైన వాటి నుండి మౌలిక రచనలనే ఎందుకు తీసుకుంటారు ?

(1) అవి సాధికారికమైనవి మరియు సహజ భాషను కలిగి ఉన్నవి.

(2) పాఠ్యపుస్తక రచయితలు వాటిని ఇష్టపడతారు.

(3) అభ్యాసాలు రూపొందించడానికి అవి ఉపకరిస్తాయి.

(4) పాఠకులకు అవి సరిపోతాయి.

**117.** ఈ క్రింది కార్యము (Task) ఏమిటి ?

ఉపధ్యాయుడు తనదైన వరవడిలో వాచకాన్ని బయటకు చదువుతాడు. ఒక బృందంగా ఉన్న విద్యార్థులు అందులోని ముఖ్యాంశాలను రాసుకొని ఆ తరువాత దానిని వాచకంగా పునర్నిర్మిస్తారు.

(1) ఉక్తలేఖనం (dictation)

(2) వ్యాకరణ ఉల్లేఖనం (dictation)

(3) తిరిగి రాసే కార్యం (rewirting task)

(4) పరస్పర ఉల్లేఖనం (mutual dictation)

**118.** ప్రథమ భాషాభివృద్ధిని సాధారణంగా ఏమంటారు ?

(1) అభ్యసనం (Learning)

(2) సముపార్జనం (Acquisition)

(3) అభివృద్ధి (Development)

(4) సంజ్ఞానం (Cognition)

**119.** ఒక ప్రథమ తరగతి ఉపాధ్యాయురాలి ముందు విభిన్న మాతృభాషలకు చెందిన విద్యార్థులు/అభ్యాసకులు ఉన్నారు. ఒకొరికరు తమ తమ భాషలలో శుభాకాంక్షలు తెలుపుకోమని ఆ అభ్యాసకులను అందరినీ అడిగింది. ప్రతిరోజూ విద్యార్థులు వివిధ భాషలకు చెందిన కొన్ని పదాలను తెలుసుకోవటానికి ప్రయత్నిస్తారు. ఈ సందర్భంగా ఆ ఉపాధ్యాయురాలు అనుసరిస్తున్న వ్యూహం ఏమిటి ?

(1) బహుళ భాషా వాదం ఒక వనరు.

(2) బహు భాషా కోవిదత్వం (Polyglotism).

(3) ఒక ఎత్తుగడగా విభిన్నత.

(4) ఏక భాషా వాదం.

**120.** ఈ క్రింది వాటిలో భాషను పరిచయం చేసేందుకు ఏది ఉత్తమమైన పద్ధతి కాదు ?

(1) రైమ్స్ మరియు పాటల ద్వారా.

(2) పదాలు మరియు క్లుప్త వాక్యాల ఉపయోగం ద్వారా.

(3) వర్ణమాల లోని అక్షరాలను చెప్పటం ద్వారా.

(4) మౌఖికం మరియు శ్రవణం ద్వారా.

www.prepp.in

Your Personal Exams Guide



**అభ్యర్థులు తెలుగును భాష-II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - V లోని (ప్రశ్న సంఖ్య 121-150 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-V [Q.No. 121 – 150],** if they have opted **TELUGU** as **LANGUAGE – II** only.

www.prepp.in
Prepp
Your Personal Exams Guide



## భాగము – V

## భాష – II

## తెలుగు

**IMPORTANT : అభ్యర్థులు తెలుగును భాష – II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము –V లోని ప్రశ్న సంఖ్య 121-150 లకు సమాధానాలు రాయాలి.**

**సూచనలు :** ఈ క్రింది ఇవ్వబడిన అంశాన్ని చదివి, **121** నుండి **128** వరకు వున్న ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

తెలంగాణ ప్రాంతంలోవున్న మన ప్రాచీన నగరాలలో కరీంనగర్ జిల్లాలోవున్న కోటి లింగాల కూడా ఒకటి. కోటి లింగాల లేక కోట లింగాల గ్రామం 18°.52′ ఉ. అక్షాంశ మరియు 79°.12′ తూ రేఖాంశాల మధ్య జిల్లా కేంద్రానికి ఉత్తరంలో 60 కి.మీ. దూరంలో వెల్లటూరు మండలం గోదావరి నది కుడివైపునవున్న కుగ్రాం. ఇక్కడ గోదావరి నది పశ్చిమం నుండి తూర్పుకు ప్రవహిస్తున్నది. ఈ ప్రాంతం ఆంధ్రదేశ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నది. ఈ వూరి కోటలో వున్న బురుజుపైవున్న కోటేశ్వర స్వామి దేవాలయాన్ని బట్టి ఈ ఊరికి కోటిలింగాల అనే పేరు వచ్చిందనేది ఊహాజనితమే. స్థానికుల కథనం ప్రకారం గోదావరి నదిలోవున్న కోటిలింగాలను బట్టి ఈ ఊరికి కోటిలింగాల అనే పేరు వచ్చిందని తెలుస్తున్నది. కాని ఈ వూరిచుట్టూ వున్న కోట మరియు శివలింగంవున్న శివాలయంను బట్టి కోటిలింగాల అనే పేరు వచ్చిందని డా. శివనాగిరెడ్డి తమ తెలంగాణలో బౌద్ధం అనే పుస్తకంలో పేర్కొన్నారు. అదే కాలక్రమేణా కోటిలింగాల అయివుంటుంది అని ఊహించవచ్చును.

గ్రీకు రాయబారి మొగస్తనీసు తన గ్రంథం ఇండికాలో ఆనాటి ఆంధ్రదేశంలో 30 పైగా ప్రాచీన దుర్గాలువున్నవని తెలియజేశాడు. క్రీ.పూ. 4వ శతాబ్దంలో నిర్మించిన కోటిలింగాల కూడ ఆ 30 దుర్గాలలో ఒకటి అయివుంటుందనటంలో ఎట్టి సందేహము ఉండకూడదు. ఇది శాతవాహనుల మొదటి రాజధానిగా 100 ఎకరాల స్థలంలో గోదావరి – పెదవాగు తీరం వెంబడి ఉన్నది. ఆనాటి శాతవాహన కోట నదీతీరం వెంట 10 మీ. ఎత్తు, 1000 మీ. పొడవు, 300 మీ. వెడల్పు గల కోట శిథిలాలుగా మిగలగా ప్రస్తుతం అక్కడక్కడ బురుజులు, కోట గోడలు, స్తంభాలు మాత్రమే శాతవహనుల చరిత్రకు ఆనవాళ్ళుగా నిలిచాయి. బహుశా అందుకే కోటిలింగాలను 'స్తంభాల పల్లి' అనికూడ చరిత్రకారులు పేర్కొన్నారు. శాతవాహన చరిత్రతోపాటు బౌద్ధమత చరిత్రకు ఈ ప్రాంతం విశిష్ట ప్రాధాన్యతను సంతరించుకున్నది. బౌద్ధ తార్కిక శాస్త్రంలో అధ్యుడుగా ప్రసిద్ధి చెంది కుందమాల అనే కావ్యాన్ని రచించిన దిఙ్నాగుడు కోటిలింగాల పరిసర ప్రాంతాల వాడేనని చరిత్రకారులు నిర్ధారించారు. కోటిలింగాల ప్రక్కనేవున్న మునులగుట్ట ప్రాంతం ఈయన కార్యక్షేత్రంగా వుండి

ఉండవచ్చును. చైనా యాత్రికుడు హుయాన్‌త్సాంగ్ కూడ ఈ ప్రాంతాన్ని సందర్శించివుండి వుండవచ్చును. ఈ ప్రాంతం ఆంధ్రదేశపు చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యతను సంతరించు-కొన్నది.

కోటిలింగాల అస్మక (అశ్మక) జనపదంలో భాగంగా వుండేది. అస్మక దేశపు రాజధాని పోతలి లేక పోతన (నిజాంబాదు జిల్లాలోవున్న బోధన్ నగరం) కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధాని, ప్రతిష్ఠానపురం (మహారాష్ట్ర) లోని ఉస్మానాబాద్ జిల్లాలోవున్న పైఠాన్, రెండవ రాజధాని కాగా, గుంటూరు జిల్లాలోవున్న ధాన్యకటకం (అమరావతి ధరణికోటల ప్రాంతం) చివరి రాజధానిగా ఉండేది. రాష్ట్ర పురావస్తుశాఖ డా. కృష్ణశాస్త్రి అధ్వర్యంలో 1979-1984 సంవత్సరాలలో ఇక్కడ జరిపిన త్రవ్వకాలలో శాతవాహనుల కాలం నాటి నగరం బయటపడింది. ఈ త్రవ్వకాలలో జనావాసాలు, పారిశుద్ధ్యపు కాలువలు, మట్టిపెంకులు, ఇటుకలు, రోమను నాణెములు, జనపద మరియు శాతవాహన నాణెములు, రోము దేశపు మట్టి పాత్రలు, ఆభరణాలు పూసలు మొదలైన వస్తుసామగ్రి లభించాయి. ఇప్పటికీ స్థానికులకు ఈ ప్రాంతంలో వివిధ పురాతన వస్తువిశేషాలు లభిస్తూనే ఉన్నాయి. ఈ గ్రామంలో 2.5 మీ. లోతులో 2500 సంవత్సరాల నాటి ప్రాచీన నగరం బయట పడటమే కాక ఎంతో అమూల్యమైన నాణేలు లభించాయి. వీనిలో రాణో గోభధ (గోభద్ర అనే రాజు) అనే పేరుతో కొన్ని శాతవాహన పూర్వపు రాజుల నాణెములు, 1.78 మీ. లోతులో రాణో సమగోప నాణెములు, 0.38 మీ. లోతులో శ్రీముఖుని నాణెములు, లభించాయి. మొదటి పులుమావి, మహాసేనాపతి సగమున, కంవాయిసిరి, మహాతలవర, సిరినార యొక్క నాణెములు ఉపరితల పొరలలో లభించాయి. ఇవేకాక పంచ్ మార్క్‌డ్ నాణెములు అక్షరాలు లేని నాణెములు, మహారథి, మహాగ్రామిక, శివశేబక, సాధకన నాణెములు తయారైన స్థితిలో ఉన్నవి కూడా దొరికాయి. సగం తయారైన నాణెములు, తిరిగి ముద్రించిన నాణెములు, కరగవేసినవి, బంగారు, రాగి, సీసంతో తయారు చేసినవి కూడా విరివిగా లభించడాన్ని బట్టి ఇక్కడ శాతవాహనుల కోశాగారం, నాణెముల ముద్రణాలయం ఉండేవని తెలుస్తున్నది.

**121.** కుందమాల గ్రంథ కర్త
(1) మెగస్తనీసు
(2) డా. కృష్ణశాస్త్రి
(3) దిఙ్నాగుడు
(4) శ్రీముఖుడు

**122.** శాతవాహన కోట ఎత్తు
(1) 10 మీటర్లు
(2) 1000 మీటర్లు
(3) 300 మీటర్లు
(4) 30 మీటర్లు

**123.** 'తెలంగాణలో బౌద్ధం' గ్రంథ కర్త
(1) డా. శివనాగి రెడ్డి
(2) దిఙ్నాగుడు
(3) కృష్ణశాస్త్రి
(4) పోతన

124. పైఠాన్ ఏ జిల్లాలో ఉన్నది?
(1) గుంటూరు
(2) గోదావరి
(3) కరీంనగర్
(4) ఉస్మానాబాద్

125. ఆంధ్రదేశంలో ప్రాచీన దుర్గాల సంఖ్య సుమారుగా
(1) 10
(2) 30
(3) 300
(4) 100

126. కోటిలింగాలకు గల మరొక పేరు
(1) స్తంభాల పల్లి
(2) అస్మక
(3) బోధన్
(4) ధాన్య కటకం

127. ఇంటకా గ్రంథ రచయిత
(1) హుయాన్‌త్సాంగ్
(2) మెగస్తనీస్
(3) శ్రీముఖుడు
(4) గోభద్ర

128. అస్మక దేశపు రాజధాని
(1) కోటిలింగాల
(2) పోతలి
(3) పైఠాన్
(4) ప్రతిష్ఠానపురం

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన అంశాన్ని చదివి, **129** నుండి **135** వరకు గల ప్రశ్నలకు సమాధానం రాయండి.

ఇండియాలో ఎప్పుడూ ప్రధానంగా మూడు విభిన్న సంస్కృతులు కనిపిస్తూ ఉంటాయి. ఒకటి – భాషలు మాట్లాడే ఆదివాసులు సంస్కృతి. రెండవది – ద్రావిడ భాషలు మాట్లాడే వారి సంస్కృతి. ఆర్యులు వాయువ్య భారతాన్ని జయించినప్పుడు వారిని ప్రతిఘటించినది ద్రావిడ భాషల వారే. ఆర్యుల కంటే వారిది గొప్ప సంస్కృతి. భారతీయ సంగీత చరిత్ర ఎప్పుడూ ఈ మూడు భిన్న సంస్కృతులతో ముడిపడే ఉంది. కాని, వాటి మీద ఎన్నడూ నిజమైన ఏకత్వం లేదు. ముండా తెగల్లో ఆదివాసీ సంగీతం, దక్షిణభారతంలో ద్రావిడ సంగీతం, ఉత్తర భారతంలో సంస్కృత సంగీత పద్ధతీ ఉన్నాయి. వీటిమధ్య సిద్ధాంతపరమైన సమాచార వినిమయం, పరస్పర ప్రభావాలు, విదేశీ ప్రభావాలు ఉన్నప్పటికీ భాషాపరమైన, జాతిపరమైన మూడు భిన్నవర్గాల సంగీత పద్ధతులు ఇప్పటికీ దేశంలో కనిపిస్తాయి. విశ్వవిఖ్యాత సంగీత పరిశోధకుడు అలెన్ డేనియెలో (ALIAN DANIELOU) చెప్పిన మాటలు అవి. సంగీత రంగంలో ఆయన చేసిన కృషి గురించి ముందుగా తెలుసుకుందాం.

డేనియెలో ఫ్రాన్స్ దేశస్థుడు. 1907 అక్టోబరు 4వ తేదీన పారిస్‌లో ఆయన జన్మించాడు. 1930 దశకం మధ్యలో ఆయన తన సంగీత శోధన యాత్ర ఆరంభించాడు. అప్పటి నుంచి 1994 తన 97వ యేట మరణించే వరకు ఇంచుమించు అరవై సంవత్సరాల కాలం ఆయన శోధన నిరాఘాటంగా సాగింది.

యూరప్ నుంచి బయలుదేరి ఉత్తర ఆఫ్రికా దేశాలలో పర్యటించి, అక్కడి నుంచి ఇరాక్, ఇరాన్, టర్కీ,

అప్ఘనిస్తాన్‌ల మీదుగా చైనా, ఇతర దూర ప్రాచ్య దేశాలన్నీ తిరిగి చివరకు భారతదేశానికి వచ్చాడు. భారతీయ సంగీత శోధనలో నిమగ్నుడైన తర్వాత ఇంకెక్కడకీ వెళ్ళాలనిపించ లేదు ఆయనకు.

రవీంద్రనాథ్ ఠాగోర్ ఆయనను శాంతినికేతన్‌లోని సంగీత పాఠశాలకు డైరెక్టర్‌గా నియమించాడు. ఆ పదవిలో కొన్ని సంవత్సరాలున్నాక ఆయన వారణాసికి వెళ్ళాడు. వారణాసి ఆయనను బాగా ఆకర్షించింది. అక్కడ పదిహేడు సంవత్సరాలుండి పోయాడు. తీగలాగితే డొంకంతా కదిలినట్లు సంగీత పరిశోధన ప్రారంభిస్తే మొత్తం భారతీయ ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాలను సమూలంగా అధ్యయనం చేయవలసి వచ్చింది. శివేంద్రనాథ్ బసు అనే విద్వాంసుని వద్ద శాస్త్రీయ సంగీతం నేర్చుకొన్నాడు. ధ్రుపద్ శైలిలో రుద్రవీణ వాయించడం నేర్చుకున్నాడు. శైవమతంపట్ల ఆకర్షితుడై కరపత్రజీ మహరాజ్ అనే గొప్ప సన్యాసివద్ద దీక్ష తీసుకున్నాడు. తన పేరును 'శివశరణ్' గా మార్చుకుని అచ్చమైన శైవజీవన పద్ధతిని అలవరచుకున్నాడు. తాను హిందువుననీ, తన అసలైన దేశం భారతదేశమేననీ ప్రకటించుకున్నాడు.

1949లో ఆయన బెనారస్ హిందూ యూనివర్సిటీ సంగీత కళాశాల డైరెక్టర్‌గా నియుక్తుడై ఆ పదవిలో ఐదేళ్ళున్నాక 1954లో మద్రాసులోని అడయార్ లైబ్రరీకి డైరెక్టర్‌గా కొన్ని సంవత్సరాలు పనిచేశాడు. 1960 ప్రాంతంలో ఆయన తన అధ్యాత్మిక గురువైన కరపత్రజీ మహరాజ్ ఆదేశంపై యూరప్‌కు తిరిగి వెళ్ళి భారతీయ సంగీత ప్రచారాన్ని ఒక ఉద్యమంగా సాగించాడు. ఫోర్డ్ ఫౌండేషన్ సహాయంతో బెర్లిన్ వెనిస్ నగరాలలో అంతర్జాతీయ తులనాత్మక సంగీత పరిశోధన సంస్థను నెలకొల్పాడు. ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ యునెస్కో అధ్వర్యాన ఆసియాకు చెందిన ప్రముఖ సంగీత విద్వాంసుల కచేరీలను నిర్వహించి, వారి రికార్డులను విడుదల చేయించి, వాటి ద్వారా యూరప్‌లో భారతీయ శాస్త్రీయ సంగీతానికి గుర్తింపు తెచ్చాడు. భారతీయ సంగీత శోధనపై డేనియోలో సామవేద కాలం నుంచి తన కాలం వరకు సంస్కృతం, హిందీ, ఉర్దూ, మరాఠీ, గుజరాత్, బెంగాలీ, ఇంగ్లీషు, ఫ్రెంచ్, పర్షియన్ భాషలలో వెలువడిన వందలాది గ్రంథాలను అధ్యయనం చేశాడు. మిక్కిలి అరుదైన 800 లిఖిత ప్రతులను పరిశీలించాడు. తన జీవితంలో సగం కాలం హిందువుగా జీవించిన ఆయన తన మరణానంతరం హిందూ సంప్రదాయానుసారం తనకు అంత్యక్రియలు జరగాలని కోరుకున్నాడు. అలాగే జరిగింది.

గ్రంథాల నుంచి, విద్వాంసుల నుంచి తాను సేకరించిన సమాచారాన్ని, వాటిపై తన అభిప్రాయాలను, విశ్లేషణలను ఆయన ఎప్పటికప్పుడు కార్డుల మీద, కాగితాల మీద రాసుకొంటూ ఉండేవాడు. టైప్‌రైటర్ అందుబాటులో ఉంటే టైప్ చేసేవాడు. వాటిని, ఇండియాలో తాను సేకరించిన గ్రంథాలను ఆయన వెనిస్ (ఇటలీ)లోని 'ది వెనిస్ అండ్ ది ఈస్ట్ ఇన్‌స్టిట్యూట్' కు విరాళంగా సమర్పించారు. ఇండియా, దూర ప్రాచ్యదేశాల సంగీత సంస్కృతుల అధ్యయనాన్ని పరిశోధనను ప్రోత్సహించడానికి, సమాచారాన్ని భద్రపరచడానికి 1958లో నెలకొల్పబడినది ఈస్ట్ ఇన్‌స్టిట్యూట్. డేనియెలో ఈ సంస్థకు అప్పగించిన తన నోట్స్ కార్డులు, కాగితాల సంఖ్య ఇంచుమించు మూడు లక్షలు ! వీటిలో కొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. ఈ సమాచారమంతటినీ డిజిటలైజ్ చేసే

పని, కేటలాగ్ చేసే పని ఈస్ట్ ఇన్‌స్టిట్యూట్ 2001లో చేపట్టి పూర్తి చేసింది.

**129.** ఎలన్ డేనియెలో ఏ దేశస్థుడు ?
(1) ఇరాన్ (2) ఇరాక్
(3) టర్కీ (4) ఫ్రాన్స్

**130.** ఎలన్ డేనియోలోకి శాస్త్రీయ సంగీతం నేర్పిన గురువు
(1) శివేంద్రనాథ్
(2) రవీంద్రనాథ్ ఠాగోర్
(3) కరపత్రజీ మహరాజ్
(4) శివశరణ్

**131.** అలెన్ డేనియెలో మరణించిన సంవత్సరం
(1) 1949 (2) 1930
(3) 1994 (4) 1960

**132.** ఈ క్రింది వాటిలో ఒక భాషకు సంబంధించిన గ్రంథాలను ఎలన్ డేనియోలో అధ్యయనం చేయలేదు.
(1) ఫ్రెంచ్ (2) బెంగాలీ
(3) గుజరాతీ (4) కొంకణీ

**133.** 'ఎలన్ డేనియోలో' ఇండియాలో తాను సేకరించిన పుస్తకాలను ఎవరికి విరాళంగా ఇచ్చాడు ?
(1) శాంతినికేతన్
(2) ది వెనిస్ & ది ఈస్ ఇన్‌స్టిట్యూట్
(3) యునెస్కో
(4) అడయార్ లైబ్రరీ

**134.** ఎవరి సహాయంతో ఎలన్ డేనియోలో బెర్లిన్‌లో తులనాత్మక సంగీత పరిశోధనా సంస్థను నెలకొల్పాడు.
(1) ఐక్యరాజ్య సమితి
(2) యునెస్కో
(3) రవీంద్రనాథ్ ఠాగోర్
(4) ఫోర్డ్ ఫౌండేషన్

**135.** 'ఎలన్ డేనియోలో' మారు పేరు
(1) శివేంద్రనాథ్ (2) కరపత్రజీ
(3) శివశరణ్ (4) ధ్రుపద్

**136.** ఆర్టికల్ 343 (2) ప్రకారం రాజ్యాంగం ఈ క్రింది వాటిలో దేనిని ఉపయోగించే అవకాశం కల్పిస్తుంది ?
(1) అధికార భాషగా హిందీ.
(2) సహ అధికార భాషగా హిందీ.
(3) అధికార భాషగా ఆంగ్లం.
(4) సహ అధికార భాషగా ఆంగ్లం.

**137.** ఈ క్రింది వాటిలో ఏది ప్రాచీన భాషకు ప్రామాణికం కాదు ?
(1) ఒక భాషకు 1500 నుండి 2000 సంవత్సరాల చరిత్ర/లిఖిత సాహిత్యం కలిగి ఉండటం.
(2) ఆ భాషలో కొంత ప్రాచీన సాహిత్యం/ఇతిహాస సాహిత్యం లిఖిత రూపంలో ఉండటం.
(3) ఆ భాష పెద్ద్యాల్లు భాషలకు చెందినది కాకపోవటం.
(4) ఆ భాష తనదే అయిన మౌలిక సాహిత్య సాంప్రదాయం కలిగి ఉండి, ఇతర భాషా సాహిత్య సమూహాల నుండి అరువు తెచ్చుకోకుండా ఉండటం.

**138.** అభ్యాసకుల శ్రవణ నైపుణ్యాలను ఈ క్రింది పద్ధతి ద్వారా అంచనా కట్టవచ్చు.
(1) వారితో క్రమం తప్పకుండా డ్రిల్లు, అభ్యాసం చేయించటం.
(2) ఒక కథ చెప్పి అవగాహనకు సంబంధించిన ప్రశ్నలు అడగటం.
(3) వారికి మరింతగా మౌన పఠనం చేసే అవకాశం కల్పించటం.
(4) వారిని విహార యాత్రలకు తీసుకుపోవటం.

**139.** పఠనానికి సంబంధించి ప్రాథమిక దశలో ఉపాధ్యాయుడు దృష్టి నిలుపవలసింది దేని మీద?

(1) భాషలోని వర్ణమాలను బట్టీ పట్టించడం.

(2) పఠనంలోని ధారాళత.

(3) అక్షర-ధ్వని సంబంధాన్ని వృద్ధి పరచటం.

(4) పఠనంలో కచ్చితత్వం.

**140.** శ్రవణం మరియు పఠనం అనేవి

(1) గ్రాహక కౌశలం (Receptive skills)

(2) వ్యక్తీకరణ కౌశలం (Expressive skills)

(3) ఆశక్తి కౌశలం (Interesting skills)

(4) ఆలోచనా కౌశలం (Thinking skill)

**141.** ఉపాధ్యాయులు యువ రచయితల వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఈ క్రింది వాటిలో ఒక విధానం ద్వారా స్పందించ వచ్చు.

(1) వ్యాకరణ సంబంధ విషయాలలో వారు చేసిన పొరపాట్లకు సంబంధించి వివరణాత్మక ఫీడ్ బ్యాక్ ఇవ్వటం.

(2) వారు బాగా చేసిన వాటిని ప్రశంసించటం, ప్రత్యేక వ్యాఖ్యలను వారి మాటలు ఉపయోగిస్తూ చేయటం.

(3) వారి పొరపాట్లను పట్టించు-కోవద్దని చెప్పటం.

(4) తరగతి గదిలో బాగా రాయనందుకు వాళ్ళను గ్రేడ్ చేయటం.

**142.** ఈ క్రింది వాటిలో భాషా సముపార్జనకు, భాష అభ్యసనానికి మధ్య ఉన్న వ్యత్యాసం ఏది ?

(1) ధారాళత మరియు కచ్చితత్వం.

(2) భాషా సంబంధిత పరిచయం కలిగి ఉండటం.

(3) కచ్చితత్వం మరియు వేగం.

(4) వేగం మరియు ఉచ్చారణ.

**143.** మాతృభాషను ఒక వనరుగా వాడుకొనడానికి సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది సరైన ప్రకటన కాదు ?

(1) అది పిల్లలకు నేర్చుకోవటంలో, ఆలోచించటంలో వ్యక్తీ-కరించటంలో ఉపకరిస్తుంది.

(2) అది పిల్లలకు అర్థ కల్పన పరిక్రమంలో సానుకాల పాత్రను నిర్వహిస్తుంది.

(3) మాతృభాష విద్యా సంబంధ విషయాలలో మరింత గొప్పదైన స్థలాన్ని కల్పిస్తుంది.

(4) అది ద్వితీయ భాషను విస్మరించటంలో దోహదకారిగా నిలుస్తుంది.

**144.** ప్రాథమిక స్థాయిలో పిల్లవాడి భాషాభివృద్ధిలో అత్యంత ముఖ్యమైంది ఈ క్రింది వాటిలో ఏది ?

(1) వ్యాకరణ జ్ఞానం

(2) భాషా సమృద్ధ పరిసరాలు

(3) భాషా పాఠ్య పుస్తకం

(4) పిల్లవాడిని అంచనా వేయటం

www.prepp.in



**145.** 'పోర్ట్‌ఫోలియో' అనేది దేనికి ఉదాహరణ ?

(1) స్వీయ మూల్యాంకనం

(2) ఉపాధ్యాయ మూల్యాంకనం

(3) స్వీయ మరియు ఉపాధ్యాయ మూల్యాంకనాలు రెండింటికి

(4) స్టేట్ బోర్డు మూల్యాంకనం

**146.** క్రాస్‌వర్డ్ పజిల్ ఏది పెంపొందటానికి ఉపకరిస్తుంది ?

(1) శ్రవణ కౌశలం

(2) లేఖన కౌశలం

(3) శబ్దకోశ జ్ఞానం

(4) సాహిత్య అర్థం

**147.** మాట్లాడే క్రియను అంచనా వేయడానికి ఈ క్రింది వాటిలో దేని అవసరం ఉండదు ?

(1) శబ్దాల, పదాల ఉచ్చారణ.

(2) సందర్భానుగతం సరియైన పదరూపాల ప్రయోగం.

(3) నిఘంటు వాడకం, సమానార్థక పదకోశ ఉపయోగం.

(4) మాట్లాడటంలో స్పష్టత.

**148.** ఒక భాష వర్ణమాలను వాటి శబ్దాలలో సహా ఉపయోగిస్తూ పఠనాన్ని బోధించే పద్ధతిని ఏమంటారు ?

(1) ప్రత్యక్ష పద్ధతి

(2) ధ్వని పద్ధతి (Phonic method)

(3) సంపూర్ణ భాష (Whole-language)

(4) శకల భాష (Part-language)

**149.** పాఠ్యపుస్తకానికి, బాహ్యంగా వెళ్లటమంటే

(1) పాఠ్యపుస్తకం కాకుండా అదనపు టీచింగ్ మెటీరియల్‌ను అందించడం.

(2) పాఠ్యపుస్తకాన్ని విస్మరించి, దాని దాటివెళ్ళడం పోవటం.

(3) జ్ఞానం పాఠ్యపుస్తక కేంద్రంగా ఉండటం.

(4) పాఠ్యపుస్తకానికి బాహ్యంగా వెళ్లి విద్యార్థులకు అదనపు భారాన్ని వేయటం కాదు.

**150.** మూడవ తరగతి విద్యార్థులకు ఒక ఉపాధ్యాయురాలు ఎన్వలప్ కవరును చేయటానికి సంబంధించిన సూచనలు ఇస్తోంది. విద్యార్థులు వాటిని అనుసరిస్తున్నారు. భాషా తరగతి గదిలో ఈ కార్యక్రమం విద్యార్థులకు ఏ విధంగా ఉపకరించగలదు ?

(1) రచనా కౌశల్యం పెంపొందించేందకు.

(2) మాట్లాడే కౌశల్యం పొంపొందించేందుకు.

(3) శ్రవణ కౌశల్యం పెంపొందించేందుకు.

(4) వారి సృజనాత్మకతను పెంపొందించేందుకు.

www.prepp.in



## SPACE FOR ROUGH WORK

Your Personal Exam Guide

www.prepp.in

Prepp
Your Personal Exams Guide



క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్ లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.
2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ-2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే నీలి బాల్- పెన్నుతో నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.
3. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.
4. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.
5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.
6. ఓ ఎమ్ ఆర్ సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.
7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.
8. పరీక్ష హాలు/గదిలలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్-ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకొనబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.
9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.
10. కేంద్ర పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.
11. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది.
12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.
13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.
14. పరీక్షా పుస్తకం, మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితుల లోనూ వేరు చేయకూడదు.
15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

www.prepp.in



**निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :**

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें ।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **काले/नीले बॉल पॉइन्ट पेन** से भरें । एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है ।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ । परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें ।
4. परीक्षा पुस्तिका एवं उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर पत्र के संकेत या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी ।
5. परीक्षा पुस्तिका / उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका संकेत व संख्या को परीक्षार्थी सही तरीके से हाज़िरी-पत्र में लिखें ।
6. OMR उत्तर पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी । इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए ।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है ।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्वीच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए । इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और उनके विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित ।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें ।
11. कार्यरत निरीक्षक को अपना उत्तर पत्र दिए बिना एवं हाज़िरी-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे । यदि किसी परीक्षार्थी ने दूसरी बार हाज़िरी-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा । **परीक्षार्थी अपने बाएँ हाथ के अंगूठे का निशान हाज़िरी-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ ।**
12. इलेक्ट्रॉनिक / हस्तचालित परिकलक का उपयोग वर्जित है ।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी बोर्ड के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं । अनुचित साधनों के सभी मामलों का फैसला बोर्ड के नियमों एवं विनियमों के अनुसार होगा ।
14. किसी हालत में परीक्षा पुस्तिका और उत्तर पत्र का कोई भाग अलग न करें ।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल / कक्ष छोड़ने से पूर्व उत्तर पत्र कक्ष-निरीक्षक को अवश्य सौंप दें । परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं ।**

**READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY:**

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Black/Blue Ball Point Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
4. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet / Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the examination hall/ room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the examination halls/ rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against them including cancellation of examination.
9. Each candidate must show on demand his / her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his / her seat.
11. The candidates should not leave the Examination Hall/ Room without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where a candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic / Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Board with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Board.
14. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Hall / Room.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***